
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC hmda TS-bPASS
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 25-08-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# ఉద్యోగం రాలేదని డిప్రెషన్‌లోకి..



ఉన్నత విద్య పూర్తిచేసి మంచి భవిష్యత్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్న హైదరాబాదీ యువకుడు సాయిప్రదీప్ (ఝుఅజూతీఝుఎవవజూ) జీవితం విషాదాంతమైంది. ఉద్యోగం కోసం చేసిన ప్రయత్నాలు ఫలించక తీవ్ర మనస్తాపానికి గురై అతడు ఆత్మహత్య (ాబఅషఅఎవ) చేసుకున్నాడు. ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌లోని దమ్మాయిగూడ శ్రీనివాసనగర్ కాలనీకి చెందిన సాయిప్రదీప్ 2024లో ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లాడు. టెక్సాస్ రాష్ట్రం (ఎవఝుం ళీఖీవ) లోని శాన్ ఆంటోనియోలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశాడు. చదువు పూర్తయిన తర్వాత అక్కడే ఉద్యోగం సాధించి స్థిరపడాలని భావించాడు.అయితే గత నాలుగు నెలలుగా ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నా ఆశించిన ఫలితం దక్కలేదు. వరుసగా అవకాశాలు చేజారడంతో తీవ్ర ఒత్తిడికి లోనైన సాయిప్రదీప్ మానసికంగా కుంగిపోయినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఈ క్రమంలో ఆగస్టు 21న శాన్ ఆంటోనియోలోని తన గదిలో సాయిప్రదీప్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనతో.. విదేశాలకు వెళ్లి ఉన్నత చదువులు పూర్తి చేసిన తర్వాత ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్న పలువురు విద్యార్థులు ఎదుర్కొంటున్న ఒత్తిడి మరోసారి చర్చనీయాంశమైంది. చదువు, ఉద్యోగం, ఆర్థిక పరిస్థితులు వంటి అంశాలు యువతపై తీవ్ర మానసిక ప్రభావం చూపుతున్న నేపథ్యంలో కుటుంబసభ్యులు, స్నేహితుల సహకారం ఎంతో అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

- డ్రగ్స్ నిర్మూలనపై ప్రత్యేక దృష్టి
- ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారించి
- బాధితులకు సత్వర న్యాయం అందించాలి
- పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత
- ఇవ్వాలి మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమన్వయంతో పనిచేయాలి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఈగల్ ఫోర్స్ ఎస్పీ రఘువీర్

2లో

# భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. అన్నదానం నిర్వహించిన ప్రముఖ వ్యాపారవేత్త గండేటి స్వరూప శ్రీరాములు గౌడ్






**క్రైమ్ మిర్రర్, శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ హంపి విరూపాక్ష విద్యారణ్య మహా సంస్థాన సంచాలిత శ్రీ రాజరాజేశ్వరి సమేత బ్రహ్మసూత్ర మరకత లింగేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం రెండో సోమవారం వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా శంకర్‌పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గండేటి స్వరూప శ్రీరాములు గౌడ్, బుల్కాపురం శ్రీశైలం రెడ్డి, కోనాపురం వడ్ల నరసింహ చారి, మందపాటి సత్యనారాయణ రెడ్డి, హైదరాబాద్‌కు చెందిన కృపానంద్, చేవెళ్లకు చెందిన ఇంద్రసేన అనూష్ తదితరులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించి సేవాభావాన్ని చాటుకున్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన అన్నదాతలను ఆలయ నిర్వాహకులు స్వామివారి శేష వస్త్రాలతో ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్రపటాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పీ గ్యాస్ డీలర్ శ్రీదేవి, రుక్మిణి జగదీశ్వర్ గౌడ్, సావిత్రి సత్యనారాయణ గౌడ్, రఘు లతా గౌడ్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు, భక్తులు, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో భారీ కమర్షియల్ నిర్మాణం.. అనుమతులు లేకుండానే పనులు ఎలా?

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ స్టేట్ బ్యూరో:** ఖజాగూడ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 27/1 భూమిపై కొనసాగుతున్న భారీ కమర్షియల్ భవన నిర్మాణం ఇప్పుడు అధికార యంత్రాంగం తీరుపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. సంబంధిత భూమి ప్రభుత్వ భూమి అని తహసీల్దార్ స్థాయిలో నిర్ధారణ అయినప్పటికీ, అదే స్థలంలో ప్రైవేట్ వ్యక్తులు భారీ కమర్షియల్ భవన నిర్మాణాన్ని చేపడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ అసలు ప్రశ్న నిర్మాణం ఎవరు చేపడుతున్నారు? అన్నది మాత్రమే కాదు.. ప్రభుత్వ భూమిలో నిర్మాణానికి అనుమతి ఎవరు ఇచ్చారు? అన్నదే. వ్యవహారంపై సమాచార హక్కు చట్టం (=ɔ×) ద్వారా వివరాలు కోరగా, సంబంధిత తహసీల్దార్ కార్యాలయం నుంచి ఎలాంటి నిర్మాణ అనుమతి ఇవ్వలేదని లిఖితపూర్వకంగా సమాధానం వచ్చినట్లు సమాచారం. మరి తహసీల్దార్ కార్యాలయం ఎలాంటి అనుమతి ఇవ్వలేదంటే.. నిర్మాణ పనులు ఏ ఆధారంతో కొనసాగుతున్నాయి? అన్న ప్రశ్న తలెత్తుతోంది.



| S.No. | Name of the District | Name of the Mandal | Name of the Village | Sy.No. & Sub-Division (If any) | Town Sy.No. (If applicable) | House No. (If applicable) | Extent (Sq.Yards) | State Government/ C… Government |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 15 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 22/AA/2 | - | - | 3267 (0-27) | Sarkari - State Gover… |
| 16 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 23 | - | - | 14278 (002-38) | Sarkari - State Gover… |
| 17 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 27/1 | - | - | 146168 (30-08) | Stadium - State Gover… |
| 18 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 27/2/A | - | - | 9680 (2-00) | Poramboke - State Gov… |
| 19 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 27/3 | - | - | 24200 (5-00) | Poramboke - State Gov… |
| 20 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 28 | - | - | 154759 (31-39) | Gairan - State Gover… |
| 21 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 28/1 | - | - | 24200 (5-00) | Pacific Hospital - State G… |
| 22 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 28 | - | - | 178959 (26-39) | Gairan (22-22) - State Go… Customs Dept (3-00) - … Government CGG (1-17) - Central Go… |
| 23 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 158 | - | - | 121 (0-01) | Sarkari - State Gover… |
| 24 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 161 | - | - | 3267 (00-27) | Khabarastan - State Gov… |

### అనుమతులు ఉన్నట్లు చూపుతున్న పత్రాల సంగతేంటి?

నిర్మాణానికి సంబంధించి అనుమతులు ఉన్నట్లు చూపించే కొన్ని పత్రాలు బయటకు వచ్చినప్పటికీ, వాటి ప్రామాణికతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత పత్రాలు నిజమైనవేనా? వాటిని ఏ అధికారి జారీ చేశారు? ఏ ఫైల్ నంబర్‌పై జారీ చేశారు? ఆ ఫైల్ అసలు ప్రభుత్వ రికార్డుల్లో ఉందా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది. ఒకవైపు రెవెన్యూ రికార్డుల్లో భూమి ప్రభుత్వ భూమిగా ఉందని అధికారులు చెబుతుండగా.. మరోవైపు అదే భూమిపై భారీ స్థాయిలో ప్రైవేట్ కమర్షియల్ నిర్మాణం కొనసాగుతుండటం అధికారుల పర్యవేక్షణపై అనుమానాలకు తావిస్తోంది.

### రెవెన్యూ, మున్సిపల్ అధికారుల పాత్రపై ప్రశ్నలు

భూమి ప్రభుత్వ భూమి అయితే నిర్మాణ అనుమతి కోసం దరఖాస్తు చేసినప్పుడు సంబంధిత రెవెన్యూ రికార్డులను అధికారులు పరిశీలించారా? పరిశీలించి ఉంటే ప్రభుత్వ భూమిపై ప్రైవేట్ నిర్మాణానికి అనుమతి ఎలా వచ్చింది? అనుమతి రాకపోతే నిర్మాణ పనులు ప్రారంభమైన వెంటనే సంబంధిత అధికారులు ఎందుకు అడ్డుకోలేదు? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అంతేకాకుండా నిర్మాణానికి ఉపయోగిస్తున్న పత్రాలు నిజమైనవా కాదా అన్నది నిర్ధారించేందుకు సంబంధిత శాఖలు అసలు రికార్డులతో పోల్చి పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది.

### నిర్మాణం కొనసాగుతుంటే అధికారుల నిఘా ఎక్కడ?

ప్రభుత్వ భూమిలో భారీ కమర్షియల్ నిర్మాణం జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న సమయంలో రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు సంయుక్తంగా స్థల పరిశీలన నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందుంచాల్సిన అవసరం ఉంది. తహసీల్దార్ అనుమతి ఇవ్వలేదని లిఖితపూర్వకంగా చెబుతున్నప్పుడు.. నిర్మాణం మాత్రం ఎలా కొనసాగుతోంది? అనుమతులు లేకపోతే నిర్మాణాన్ని ఎవరు అడ్డుకోవాలి?, అనుమతులు ఉన్నట్లు చూపుతున్న పత్రాలను ఎవరు జారీ చేశారు?, ఆ పత్రాలు అసలైనవేనా?, ప్రభుత్వ భూమిపై ప్రైవేట్ నిర్మాణానికి తెరవెనుక నుంచి సహకారం అందించిన అధికారులెవరైనా ఉన్నారా? ఇలాంటి ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

### ఉన్నతాధికారులు దృష్టి సారించాలి..

ఈ వ్యవహారంపై జిల్లా యంత్రాంగం, +ఎవీజ టౌన్ ప్లానింగ్ విభాగం, సంబంధిత రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి భూమి హక్కులు, నిర్మాణ అనుమతులు, సమర్పించిన పత్రాలు, ఫైల్ కదలికలు, సంబంధిత అధికారుల పాత్రపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ భూమి అని అధికారులే నిర్ధారించిన తర్వాత కూడా నిర్మాణం కొనసాగుతుంటే.. ఈ నిర్మాణం వెనుక అసలు కథేంటి? అధికారుల నిఘా వ్యవస్థ నిద్రపోతుందా? లేక ఎవరి అండదండలతో పనులు సాగుతున్నాయా? ఈ ప్రశ్నలకు అధికారుల సమాధానం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. నిఘా వ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపుకాస్తుంది..! రేపటి కథనంలో మరింత సమాచారం తో మీ ముందుకు...



# వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలి

### ప్రధాన ట్రాఫిక్ కూడళ్లను పరిశీలించిన జాయింట్ సీపీ

సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని గచ్చిబౌలి, రాయదుర్గం ప్రాంతాల్లో ఉన్న పలు ప్రధాన ట్రాఫిక్ కూడళ్లను జాయిం ట్ సీపీ (ట్రాఫిక్) సన్‌ప్రీత్‌సింగ్ ట్రాఫిక్ అధికారులతో కలిసి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించి వాహనాల రాకపోకలను సాఫీగా సాగించేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. జర్నలిస్ట్స్ కాలనీ కమాన్ వద్ద యూటర్న్ ఏర్పాటు, అపర్ణ శాంగ్రిలా-గౌలిదొడ్డి మార్గంలో రహదారి విస్తరణ, మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా విప్రో జంక్షన్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు, రహదారి పకన పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించడం, ఫ్రీ లెఫ్ట్‌లను విస్తరించడం వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గౌలిదొడ్డి- నానక్ రామ్ గూడ -ఐఐఐటీ- ఐసీఐసీఐ మార్గంలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వాహనాలను వేర్వేరు మార్గాల్లోకి మళ్లించడం, అవసరం లేని యూటర్న్‌లను తగ్గించడం, నిరంతరాయంగా ట్రాఫిక్ సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వంశీరామ్ బీఎస్ఆర్ టవర్స్ నుంచి మేడికుంట అంచు మీదుగా మంత్రి కన్‌స్ట్రక్షన్స్ రోడ్డుకు ప్రత్యామ్నాయ మార్గాన్ని అభివృద్ధి చేసే అంశాన్ని జాయింట్ సీపీ అధికారులతో ఆరాతీశారు. ఐటీసీ కోహినూర్ వద్ద కొనసాగుతున్న పనులను పరిశీలించిన ఆయన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. పాదచారులు రోడ్డు దాటేందుకు నిర్దేశించిన ప్రాంతాల్లో సరైన సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, సురక్షిత రాకపోకల కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను వినియోగించేలా ప్రజలకు స్పష్టమైన మార్గనిర్దేశం చేయాలని టీజీఐఐసీ అధికారులకు సూచించారు. ఆయన వెంట ఎస్‌సీఎస్‌సీ సీఈవో నవేద్ ఖాన్, ఏసీపీడీపీ టి.హన్మంతరావు, గచ్చిబౌలి, రాయదుర్గం ట్రాఫిక్ పోలీసులు ఉన్నారు.



# 4,7వ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

### మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్

**వనపర్తి ఆగస్టు 24 క్రైమ్ మిర్రర్:** అర్హులైన పేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 4వ, వార్డుకు చెందిన మైమునా తగిసిన బేగం,ఎండి సైకిల్, 7వ, వార్డుకు చెందిన పార్వతి, విజయ్ లకు నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ భూమిపూజ చేసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... సొంత స్థలం ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. వార్డుల్లో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేశామని, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణ బిల్లుల నగదు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకే జమ అవుతుందని, దళారులను నమ్మి మోసపోవద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర, స్థానిక వార్డు కౌన్సిలర్లు, జములమ్మ, శివసాయి, పర్వీన్ షకీల్, భాగ్యలక్ష్మి శివ, వార్డ్ ఆఫీసర్లు విష్ణు,ప్రశాంత్ నాయకులు పెద్ద రాముడు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో విద్యుత్ సమస్యలపై బీజేపీ వినతి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో చిట్యాల ఎంపీడీవోకు విద్యుత్ సమస్యలపై ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో రోజుకు 15 నుంచి 20 సార్లు విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, దీంతో వ్యాపారులు, ఆస్పత్రులు, గృహ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఊరుమడ్ల రోడ్డు 33/11 కేవీ సబ్‌స్టేషన్‌పై అధిక భారం కారణంగానే సమస్య తలెత్తుతోందని పేర్కొన్నారు. రైల్వే ట్రాక్ పక్కన ఖాళీ స్థలంలో కొత్త సబ్‌స్టేషన్ లేదా ఫీడర్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని, అది సాధ్యం కాకపోతే ప్రస్తుతం ఉన్న రెండు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లలో ఒకదాన్ని బస్‌స్టాండ్ ప్రాంతానికి మార్చి పట్టణానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుంచు శ్రీనివాస్, మాస శ్రీనివాస్, చికిలం మెట్ల అశోక్, కన్నబోయిన మహాలింగం, జయరాపు రామకృష్ణ, గంజి గోవర్ధన్, గోషిక వెంకటేశం, కాంచర్ల శంకర్ రెడ్డి, ఈదుదల మల్లేష్, కన్నెబోయన మురళీకృష్ణ పాల్గొన్నారు.




# వట్టిపల్లి గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

### పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తున్న సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ

**మర్రిగూడ (క్రైమ్ మిర్రర్):** మండలంలోని వట్టిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో, పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రధాన వీధులు, కాలనీలు, మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, మోరీల్లోని వ్యర్థాలను తొలగిస్తున్నారు. వర్షాల కారణంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించడంతో పాటు, నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి పారిశుధ్య చర్యలు చేపడుతున్నారు. నిల్వ నీటి కారణంగా దోమలు వృద్ధి చెంది, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పంచాయతీ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గ్రామంలో ఎక్కడైనా పారిశుధ్య లోపాలు కనిపిస్తే వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామ సర్పంచ్ శిరసవాడ బిక్షమయ్య పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పరిస్థితులను పరిశీలిస్తూ అవసరమైన పనులను గుర్తించి, సిబ్బందితో చేయించడం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ సెక్రటరీ వంశీ పారిశుధ్య పనుల అమలులో చురుకైన పాత్ర పోషిస్తున్నారని గ్రామస్తులు అభినందిస్తున్నారు. గ్రామంలో పారిశుధ్య పరిస్థితులపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, సిబ్బందికి అవసరమైన సూచనలు అందిస్తూ,



పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే సమస్యలను గుర్తించి, వెంటనే పరిష్కరించేందుకు సెక్రటరీ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో పారిశుధ్యం అత్యంత కీలకమని భావిస్తూ సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ సమన్వయంతో ముందుకు సాగడం అభినందనీయమని స్థానికులు అన్నారు. పారిశుధ్య పనులు కేవలం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతరం కొనసాగించాలని, ఇదే విధంగా గ్రామంలోని అన్ని ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ముత్యాలు, లింగస్వామి తదితరులు పాల్గొని పారిశుధ్య పనులను పర్యవేక్షించారు.

# శివకేశవ దేవాలయంలో 'శ్రావణ మాస పూజలు'

- సూరారం శివకేశవ ఆలయంలో
  తెల్లవారుజామున 4 గంటల నుంచే ప్రత్యేక అభిషేకాలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని శ్రీ శివకేశవ దేవాలయంలో శ్రావణ మాసం రెండో సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసంలో వచ్చే సోమవారాలకు విశేష ప్రాధాన్యత ఉండటంతో తెల్లవారుజామున నుంచే ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం 4 గంటల నుంచే స్వామివారికి నిత్య అభిషేకాలు, ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు వంగల సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రావణ సోమవారం సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని పంచామృత అభిషేకాల్లో పాల్గొన్నారు. తమ కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది. శివకేశవ స్వామివారి దర్శనం కోసం సూరారం గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని



సంతరించుకున్నాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రావణ మాసం రెండో సోమవారం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధల మధ్య కొనసాగాయి. శివకేశవ స్వామివారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆలయ అర్చకులు, భక్తులు ఆకాంక్షించారు.

# శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షుడిగా మొరిగేషన్ వేలు నియామకం

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి ప్రతినిధి:** తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 227--శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షుడిగా మొరిగేషన్ వేలు నియమితులయ్యారు. తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, క్రియాశీల కార్యకర్తగా పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు వేలు సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.నూతనంగా నియమితులైన ముద్దగని వేలు పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ టీఆర్ఎస్ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆకాంక్షించారు.



# ఆపదలో ఆదుకున్న ఆపన్నహస్తం.. బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం

**రాములు కుటుంబానికి అండగా ఉంటాం.. మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ భరోసా**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** కుటుంబ పెద్దను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న దేరంగుల రాములు కుటుంబానికి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు, స్థానిక నాయకులు అండగా నిలిచారు. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన దేరంగుల రాములు అనారోగ్యంతో బాధపడుతూ అకాల మృతి చెందారు. ఆయన మృతిచెందిన విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జడ్పీటీసీ, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే రాములు నివాసానికి చేరుకున్న వారు ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుడి భార్య, పిల్లలను ఓదార్చారు. కుటుంబ పెద్దను కోల్పోయిన బాధలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పి, ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "రాములు అకాల మరణం అత్యంత బాధాకరం. కుటుంబ పెద్దను కోల్పోయిన ఈ కుటుంబం ఒంటరిగా మిగలకుండా మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తాం. ఆర్థికంగా, సామాజికంగా అన్ని విధాలా అండగా నిలుస్తాం" అని తెలిపారు. అనంతరం రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు తరఫున జర్పుల దశరథ్ నాయక్ రూ.5,000, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ రూ.5,000 చొప్పున మొత్తం రూ.10,000 తక్షణ ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబం వద్దకు స్వయంగా చేరుకుని పరామర్శించడమే కాకుండా ఆర్థిక సహాయం అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రియ రమేష్ నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, వార్డు సభ్యుడు గణేష్ గౌడ్, నాయకులు మంగళపల్లి నరసింహ, శీను, యాదయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు ఎక్కడ పాయ. అంత ఇస్తారాజమేనా

**రంగాపురం గ్రామంలో కుంటల లెక్కలో ప్లాట్లు అమ్ముతున్న బడా వ్యాపారాలు**

**21 ఎకరాల 16 గుంటల భూమిలో పర్మిషన్ లేకుండా అమ్ముతున్న ప్లాట్లను పట్టించుకున్న నాథుడే లేడు**

**చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో పిర్యాదు**

**గ్రామ ఉపసర్పంచ్ పెద్దింటి నందీశ్వర్**



**వనపర్తి ఆగస్టు 24 క్రైమ్ మిర్రర్:** అనుమతులు లేకుండా ఫామ్ ల్యాండ్ క్రింద జరిగే మోసాన్ని, వెంచరును నిలుపుదల చేయగలరని పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్, వార్డు సభ్యులు మాల సతీష్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కావలి బాలస్వామి, పెబ్బేరు మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేష్,తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి లకు వినతిపత్రం అందజేశారు. వివరాల్లోకి వెళితే పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ శివారులోని సర్వే నెం:652, 653,654లలో మొత్తం భూమి విస్తీర్ణం 21ఎకరాల 16గుంటల భూమిలో ప్రభుత్వం నుండి "నాలా" అనుమతులు మరియు డీటీసీపీ అనుమతులు లేకుండా విక్రయిస్తున్నారు,

**శ్రీ మారుతి ఆగ్రో ఫామ్స్**

సంస్థవారు ఫామ్ పేరుతో భూమిని గుంటల రూపంలో ప్రజలకు విక్రయింపజేస్తున్నారు. ఇట్టి విషయంలో ప్రజలను మోసం చేస్తూ ప్లాట్లు అమ్ముటకు చూస్తున్నారు.ఇట్టి ఫామ్ ల్యాండ్ పేరుతో ప్రజలకు గుంటల రూపంలో అమ్మి రిజిస్ట్రేషన్ చేయుటకు మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రయత్నాలు చేస్తున్నారు.అలాగే అట్టి వెంచర్ కు తీసుకున్న భూమి నీటి మునకలో ఉన్నది ఎక్కువగా వర్షాలు వచ్చి వరదలు వచ్చినప్పుడు అట్టి పొలం నీటి మునకకు గురవుతుందని కావున పై తెలిపిన సంస్థ చేస్తున్న మోసాన్ని అరికట్టి అనుమతులు లేకుండా ఫామ్ ల్యాండ్ క్రింద జరిగే మోసాన్ని,వెంచరును నిలుపుదల చేయాలని గ్రామ ఉపసర్పంచ్ గ్రామ ప్రజలు కోరుతున్నారు

# పేదల సొంతింటి కల సాకారం..

**సింగంపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(ఆమనగల్లు):** ఆమనగల్ మండలం సింగంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మూడు ఇందిరమ్మ ఇళ్లను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి, నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నూతన గృహాల్లో లబ్ధిదారులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ సర్పంచ్ గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.



# ప్రతి మహిళలను కోటేశ్వరాలని చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మహిళ సమాఖ్య కార్యాలయంలో 20వ జనరల్ బాడీ సమావేశం మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అనిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఏపీడీకే జంగారెడ్డి హాజరై మాట్లాడుతూ... ప్రతి మహిళలను కోటీశ్వరాలిని చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అలాగే సమాఖ్య అధ్యక్షురాలు 2025, 26 సంవత్సరంలో చేసిన కార్యక్రమం గురించి అలాగే 2026, 27 చేయబోయే కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి గ్రామ సంఘం లో జీవనోపాదుల సంబంధించిన యూనిట్లు పెట్టుకొని ప్రతి మహిళకు ఉపాధి కల్పించాలని అన్నారు. గ్రామాలలో ఉన్న ప్రతి వికలాంగునికి సంఘంలో చేర్పించి ప్రతి వికలాంగునికి జీవనోపాదుల గురించి రుణాలు ఇప్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, ఏపిఎం శ్రీదేవి, సిసి లు సుర్వి విష్ణు,సత్యనారాయణ, వెంకటయ్య, కృష్ణయ్య, ఎం ఎస్ ఓ బీ లు సుమలత, శశిరేఖ, రోజా,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో ఉధృతంగా ఆటోల బంద్

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లు చేపట్టిన నిరవధిక బంద్ కొనసాగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆటో కార్మిక సంఘాల జేఏసీ సమ్మె విరమించినట్లు ప్రకటన వెలువడినప్పటికీ, క్షేత్రస్థాయిలో సరైన సమాచారం అందకపోవడంతో గొల్లపల్లిలో డ్రైవర్లు స్వచ్ఛందంగా రోడ్డెక్కి తమ నిరసనాన్ని తెలిపారు. గొల్లపల్లి మండల ఆటో సంఘం అధ్యక్షులు సిరికొండ తిరుపతి ఈ సందర్భంగా మాట్లాడుతూ, 'మహాలక్ష్మి' ఉచిత ప్రయాణ పథకం వల్ల ఆటో డ్రైవర్ల పొట్టకొట్టబడుతోందని, కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఎన్నికల హామీ మేరకు ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ. 12,000 ఆర్థిక సాయం అందించాలని, ఆటో కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా 'సంక్షేమ బోర్డు' ఏర్పాటు చేసే వరకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.

**బంద్ లో పాల్గొన్న సభ్యులు:**

ప్రధాన కార్యదర్శి: ఇరుకు నరసయ్య ఉపాధ్యక్షులు (వైస్ ప్రెసిడెంట్): బాదినేని మల్లారెడ్డి, ఒరగంటి పెద్దయ్య సభ్యులు: దోమల మహేందర్, పొన్నం తిరుపతి, నల్ల కిరణ్, గరుగంటి కనకయ్య, గొల్లపల్లి మారుతి, చాతల్ల శివరాజం, పల్లెర్ల తిరుపతి, చిట్యాల మొండయ్య, బొద్దుపల్లి లచ్చయ్య, పొలం లచ్చయ్య తదితరులు ఈ బంద్‌లో ప్రత్యక్షంగా పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఆటోలు పూర్తిగా నిలిచిపోవడంతో మండల కేంద్రంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వ స్పష్టమైన హామీ వచ్చే వరకు డ్రైవర్లు తమ ఆందోళన





## శ్రావణమాసం సందర్భంగా శివకేశ ఆలయంలో ప్రత్యేక పూజలు

**మందమర్రి టౌన్ ఆగస్టు 24 క్రైమ్ మిర్రర్:** మంచిర్యాల జిల్లా మందమర్రి మందమర్రి పట్టణంలోని అంగడి బజార్‌లోని శివకేశ ఆలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని శివునికి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగగా, భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారని తెలిపారు.అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశామని అన్నారు. శ్రావణమాసం సందర్భంగా మొదటి సోమవారం కూడా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించామని, రెండో సోమవారం కూడా కొనసాగిస్తున్నామన తెలిపారు. శ్రావణమాసంలో మిగిలిన మరో రెండు సోమవారాల్లో కూడా అన్నప్రసాద కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఆలయ కార్యక్రమాలకు సహకరిస్తున్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.భక్తుల సహకారంతో శ్రావణమాస పూజా కార్యక్రమాలను మరింత ఘనంగా నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు.

## అక్రమంగా నిర్మిస్తున్న ఫామ్‌హౌజ్ ని తొలగించాలి

**మందమర్రి పట్టణ సిపిఐ కార్యదర్శి కామెరా దుర్గరాజ్**

**మందమర్రి టౌన్ ఆగస్టు 24 క్రైమ్ మిర్రర్:** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 347/2 లో గల 3 ఎకరాల 20 గుంటల భూమిని 1/70 చట్టం ద్వారా సీలింగ్ పట్టా భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న ఫామ్‌హౌజ్ నిర్మాణాన్ని తక్షణమే తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఐ మందమర్రి పట్టణ కార్యదర్శి కామెరా దుర్గరాజ్ సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1/70 చట్టం ద్వారా గతంలో సీలింగ్ పట్టా కింద భూనేని రాజుకు ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. సదరు వ్యక్తి మరణించడంతో అతనికి వారసులు లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు,భూ కబ్జాదారులు ఆ భూమిని ఆక్రమించుకున్నారని అన్నారు. ఈ భూమి 1/70 చట్టం పరిధిలో ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ఫామ్‌హౌజ్ నిర్మాణం చేపడుతున్నారని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి సర్వే నెంబర్ 347/2 భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను కూల్చివేసి కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మందమర్రి మండల కార్యదర్శి తాళ్లపల్లి వీరయ్య, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంటోనీ దినేష్ ఉప్పులేటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మంచి కమ్యూనిస్టు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాము**



**యాదాద్రి భువనగిరి జిల్లా, క్రైమ్ మిర్రర్:** సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, ప్రముఖ రైతు ఉద్యమ నాయకులు, వ్యవసాయ రంగంపై లోతైన అవగాహన కలిగిన మేధావి, అఖిల భారత కిసాన్ సభ మాజీ ఉపాధ్యక్షులు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి మృతి పట్ల తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సంతాపాన్ని తెలియజేస్తున్నామని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జల్లెల పెంటయ్య, కొండమడుగు నర్సింహ్మ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. మల్లారెడ్డి మరణం రైతాంగ, వ్యవసాయ కార్మిక, గ్రామీణ శ్రామిక ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంపై శాస్త్రీయ అవగాహనతో పాటు, గ్రామీణ ప్రజల జీవితాలతో మమేకమై పనిచేసిన మంచి కమ్యూనిస్టుగా కామ్రేడ్ మల్లారెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారని రైతులు, వ్యవసాయ కార్మికులు, భూమిలేని పేదలు, గ్రామీణ శ్రమజీవుల సమస్యలను కేవలం అధ్యయనం చేయడమే కాకుండా వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో వారు జీవితాంతం కృషి చేశారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలో రైతు సంఘం నిర్మాణాన్ని బలోపేతం చేయడంలో, రైతాంగ సమస్యలను ప్రజా ఉద్యమాల కేంద్రంగా తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. భూమి, సాగునీరు, వ్యవసాయ సంక్షోభం, గ్రామీణాభివృద్ధి, పేదలు, భూమిలేని ప్రజల హక్కులు వంటి అనేక సమస్యలపై ఆయన నిరంతరం పోరాడారు. గ్రామీణ ప్రాంతాల్లో శ్రమజీవుల హక్కుల కోసం సాగిన అనేక ఉద్యమాలకు వారు నాయకత్వం వహించారు. కామ్రేడ్ మల్లారెడ్డి జీవితం కమ్యూనిస్టు సిద్ధాంతంపై నిబద్ధత, రైతాంగం, వ్యవసాయ కార్మికుల పట్ల అంకితభావం, ప్రజా ఉద్యమాల పట్ల విశ్వాసం కలిగిన జీవితంవారిది. ఆయన చూపిన మార్గం, ఆయన రచనలు, ఆయన పోరాట అనుభవాలు భవిష్యత్ తరాల కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలుస్తాయని వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

# గుండాల బస్టాండ్ భవనం నిరుపయోగం.. ప్రయాణికులకు తప్పని తిప్పలు!





**బస్టాండ్ ఉన్నా.. రోడ్డుపైనే బస్సుల కోసం ఎదురుచూపులు!**

**లక్షలు ఖర్చు.. ఉపయోగం శూన్యం! గుండాల బస్టాండ్ దుస్థితి**

**రోడ్డుపైనే మహిళలు, వృద్ధులు, విద్యార్థుల నిరీక్షణ.. అధికారుల తీరుపై ప్రజాగ్రహం**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో నూతన బస్టాండ్ భవనం నిర్మించి ఏళ్లు గడుస్తున్నా.. ప్రయాణికులకు మాత్రం కష్టాలు తప్పడం లేదు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో ఆర్భాటంగా నిర్మించిన బస్టాండ్ భవనం అందుబాటులో ఉన్నప్పటికీ, ఆర్టీసీ బస్సులు మాత్రం లోపలికి రాకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు సౌకర్యం కల్పించాల్సిన బస్టాండ్.. ఇప్పుడు అలంకారప్రాయంగా మారిందని స్థానికులు మండిపడుతున్నారు. బస్సుల కోసం ప్రయాణికులు ప్రధాన రహదారిపైనే నిలబడాల్సి వస్తోంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు ఎండ, వానలను లెక్కచేయకుండా రోడ్డుపైనే బస్సుల కోసం వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొంది. రద్దీ సమయంలో రహదారిపై ప్రయాణికులు నిలబడటం వల్ల ప్రమాదాల భయం కూడా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**"ప్రజాధనం ఖర్చు చేసి.. ఉపయోగం లేకపోతే ఎందుకు?"**

గత ప్రభుత్వం ప్రజాధనంతో నిర్మించిన నూతన బస్టాండ్ భవనాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులు, అధికారులపై ఉందని స్థానికులు అంటున్నారు. భవనం నిర్మాణానికి నిధులు కేటాయించ గలిగినప్పుడు.. దానిని వినియోగంలోకి తీసుకురావడంలో ఇంత జాప్యం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లు గడుస్తున్నా గుండాల బస్టాండ్ సమస్యపై పూర్తిస్థాయిలో దృష్టి సారించకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి నిత్యం వివిధ గ్రామాల నుంచి ప్రజలు రాకపోకలు సాగిస్తుండటంతో బస్టాండ్ సమస్యకు తక్షణ పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు. ప్రజల కోసం నిర్మించిన భవనం ప్రజలకే ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని, ఇకనైనా నిర్లక్ష్యం వీడి బస్టాండ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గుండాల ప్రజలు కోరుతున్నారు.

# అర్హులంతా ఓటర్లుగా నమోదు కావాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎన్వీ సుబ్బారావు**



**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** పాలకవీడు మండలంలో అర్హులైన ప్రతి ఓటర్ ఓటు నమోదు చేయించుకోవాలని పాలకవీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.వి సుబ్బారావు అన్నారు. సోమవారం పాలక వీడు మండలం జానపహాడ్ దర్గా జేపిఎస్ ఫంక్షన్ హాల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ లు బూత్ స్థాయి నాయకులకు అందించి మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ లు అందజేసి మాట్లాడారు. మండలంలో సమిష్టి కృషితో బూతులకు కేటాయించిన బిఎల్ఎలు, గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సర్పంచ్ లు సమిష్టిగా బాధ్యతాయుతంగా ముసాయిదా ఓటర్ లిస్ట్ ను క్షుణ్ణంగా పరిశీలించి మిస్ అయిన వారికి, 18 సంవత్సరాలు నిండిన వారికి 6 వ నంబర్ ఫారం ద్వారా దరఖాస్తును సకాలంలో అందించి ఓటు నమోదు చేయాలని, అదేవిధంగా నోటీసు లు వచ్చిన వారు సరైన ధ్రువపత్రాలు అందించి ఓటు హక్కును కాపాడుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా అర్హులందరికీ ఓటు నమోదు చేయడమే లక్ష్యంగా సమిష్టిగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్ కో ఆర్డినేటర్ లు మీసాల ఉపేందర్, పెరుమాళ్ల రమేష్, తోడేటి శ్రీనివాస్ వివిధ గ్రామాల సర్పంచ్ లు, బిఎల్ఎలు, గ్రామ పార్టీ అధ్యక్షులు,నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై సీఎంసీ ఉక్కుపాదం...

**75 గజాల్లో 7 మీటర్లకు మించితే కూల్చివేతే...**

**కమిషనర్ సంచలన ఆదేశాలు....**

**క్రైమ్ మిర్రర్ సైబరాబాద్:** అంజయ్యనగర్ భవన ప్రమాదం నేపథ్యంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్రమ నిర్మాణాలపై భారీ ఎన్ఫోర్స్‌మెంట్ డ్రైవ్ కు ఆదేశించారు.

**కమిషనర్ ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలు ఇవే:**

75 చదరపు గజాల కంటే తక్కువ స్థలంలో 7 మీటర్లకు (సుమారు జి o1 అంతస్తుకు మించి) ఎత్తుతోలి నిర్మిస్తున్న ప్రతి భవనం.75 గజాల కంటే ఎక్కువ స్థలంలో ఎలాంటి అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవనాలు -- ఎత్తుతో సంబంధం లేకుండా అన్నీ.ఈ రెండు కేటగిరీల్లోకి వచ్చే నిర్మాణంలో ఉన్న భవనాలన్నింటినీ వెంటనే కూల్చివేయాలని కమిషనర్ ఆదేశించారు.

**ఫిర్యాదు వస్తే చాలు, కూల్చివేతే!....**

పౌరులు ఫిర్యాదు చేసినా, లేదా ఫీల్డ్ టీంలు స్వయంగా గుర్తించినా మూలంతో సంబంధం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ కూల్చివేతల లెక్కను ఈ రోజు నుంచి ప్రతిరోజూ తానే స్వయంగా పర్యవేక్షిస్తానని కమిషనర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో నిరంతర నిఘా ఉంచాలని టౌన్ ప్లానింగ్, ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలను ఆదేశించారు. అంజయ్యనగర్ ఘటన తర్వాత సీఎంసీ పరిధిలో అక్రమ నిర్మాణాలకు కాలం చెల్లినట్లేనని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## అసంపూర్తిగా ఉన్న రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**క్రైమ్, మిర్రర్ నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రం నుంచి కొండమల్లేపల్లి వరకు కొనసాగుతున్న రహదారి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ సామాజిక వేత్త కర్నాటి శ్రీహరి సోమవారం నాంపల్లి మండల ప్రజావాణిలో ఎంపీడీవో రామకృష్ణ శర్మకు వినతిపత్రం అందజేశారు. రహదారి నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండటంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రీహరి తెలిపారు. రహదారిపై కంకర పరిచి పనులు పూర్తికాకపోవడంతో ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, ఇప్పటికే ఎంతోమంది గాయాలపాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు, ప్రజలు ప్రతిరోజూ ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తుంటారని, రహదారి అధ్వానంగా ఉండటంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దుమ్ము, కంకర కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ప్రజల సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి రహదారి నిర్మాణ పనులను వెంటనే వేగవంతం చేసి పూర్తి చేయాలని ఎంపీడీవో రామకృష్ణ శర్మను కోరినట్లు శ్రీహరి తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా పనులు పూర్తయ్యే వరకు అవసరమైన హెచ్చరిక బోర్డులు, భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# అక్రమనిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం

**అంజయ్యనగర్లో కొనసాగుతున్న కూల్చివేతలు....**

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి ప్రతినిధి :** గచ్చిబౌలి పరిధిలోని అంజయ్యనగర్ లో కూల్చివేతలు కొనసాగుతున్నాయి. శనివారం కూలిన భవనం పక్కనే పాక్షికంగా దెబ్బతిన్న మరో అక్రమ నిర్మాణం ఉం దగా.. బాహుబలి క్రేన్ సహాయంతో దాన్ని కూల్చివే స్తున్నారు. అక్రమంగా నిర్మించిన ఇలాంటి భవనాలను మున్సిపల్, హైడ్రా అధికారులు నిశితంగా పరిశీలి స్తున్నారు. ప్రమాదం అంచున ఉన్న నిర్మాణాలను కూల్చివేస్తున్నామని చెబుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గచ్చిబౌలి పరిధిలో ఏడంతస్తుల భవనం శనివారం కూలిన ఘటన గురించి తెలిసిందే. ఈ ప్రమాదంలో



ఇద్దరు మృతి చెందారు. ఈ నేపథ్యంలో అక్రమ, పాక్షికంగా దెబ్బతిన్న నిర్మాణాలపై అధికారులు దృష్టిసారించారు.

# మహాత్మ జ్యోతి పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ జూనియర్ కళాశాలలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

**విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని రంగాల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని**

**క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ముందుకు సాగుతూ ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలి**

**కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**మునగాల ఆగస్టు 24 క్రైమ్ మిర్రర్ :** మునగాల మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలోని మహాత్మ జ్యోతి పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ జూనియర్ కళాశాలలో సోమవారం ఫ్రెషర్స్ డే వేడుకల్లో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని రంగాల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడా మరియు సృజనాత్మక కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ముందుకు సాగుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ముందుకు సాగుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల అభివృద్ధికి అన్ని విధాల పాటుపడతానని ఎమ్మెల్యే అన్నారు.



అనంతరం కళాశాల సిబ్బంది ఎమ్మెల్యేలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ ప్రణయ సమన్వయ అధికారి ఈ స్వప్న, కాలేజీ ప్రిన్సిపాల్ కే.శోభారాణి, నేరేడుచర్ల ప్రిన్సిపల్ ఎం .శ్రీనివాస్, ఆత్మకూరు ప్రిన్సిపాల్ జ.వెంకటేశ్వర్లు, చిలుకూరు ప్రిన్సిపాల్ సిహెచ్ .వీరయ్య స్టాఫ్ ఏ .నరేష్, పి గోపాలకృష్ణ, బి.సురేష్, జి ఆదినారాయణ, ఎం శ్రీను, ఎం. రవీందర్, డి. జ్యోతి, మహమ్మ ఫిర్దోజ్ హెల్త్ సూపర్వైజర్ కే నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరును డైరీ హబ్ గా మార్చాలి

**రైతు ఉత్పత్తి దారుల కార్యాలయాన్ని ప్రారంభించిన**

**ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి...**

**చిలుకూరు ఆగస్టు 24 ( క్రైమ్ మిర్రర్):** చిలుకూరు మండల కేంద్రం లో గ్రామీణ ప్రాంతాల రైతుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నాబార్డ్ సౌజన్యంతో మండలంలో 'ఏర్పాటు చేసిన భానుపురి డైరీ రైతు ఉత్పత్తిదారుల మార్క్స్ లిమిటెడ్ (ఎఫ్ పి ఓ) కార్యాలయం ను స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నాబార్డ్ డిడియం రవీందర్ నాయక్ ల తో సోమవారం కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ పాడి రైతులందరూ ఈ సంస్థలో సభ్యులుగా చేరి నాబార్డ్ అందించే రాయితీలు, సేవలను సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా రైతులు అభివృద్ధి చెందాలని కోరారు. పాలను వివిధ ఉత్పత్తులుగా మార్చి విక్రయించడం ద్వారా రైతులకు అధిక లాభాలు వస్తాయని ఆమె వివరించారు. డీడియం రవీంద్ర నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల రైతుల అభివృద్ధి లక్ష్యంగా మండలంలో రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘాన్ని ఎఫ్ పి ఓ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డి డాక్టర్ పి. పెంటయ్య, పశు వైద్యాధికారి కె.వీరారెడ్డి ఐఆర్డీఎస్ (ఎన్జీవో) వ్యవస్థాపకులు వాడపల్లి రమేష్ సర్పంచ్ కొల్లు పులమ్మ నాగయ్య, తహసీల్దార్ ధ్రువ కుమార్ ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు సీఈవో అఖిల్ రెడ్డి, చైర్మన్ కొదారు రాము, డైరెక్టర్లు కందుకూరి కృష్ణమూర్తి, నెల్లూరి నాగేశ్వరరావు, మాతంగి వీరస్వామి, ఉబ్బపల్లి మంగమ్మ, పులగం ప్రభాకర్, శిరీష, స్వాతి రాంబాబు,కాంగ్రెస్ పార్టీ,నాయకులు మండల పార్టీ అధ్యక్షులు వెంకన్న ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, షేక్ సౌంద్ మియా, నాయకులు కొల్లు నాగయ్య, పొందు రమేష్, గంగిరెడ్డి నాగిరెడ్డి, ఎడవల్లి పుల్లారావు,కోల గురుస్వామి, అల్స కాని వెంకటయ్య,గుండు వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మ సమాజ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా ఏర్పుల సురేష్ ఎన్నిక



**సంస్థాన్ నారాయణపురం, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా: ధర్మ సమాజ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామానికి చెందిన ఏర్పుల సురేష్ నూతనంగా ఎన్నికయ్యారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ధర్మ సమాజ్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఏర్పుల సురేష్ తెలిపారు. జిల్లాలో పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు. తనను జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్న పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకులకు, కార్యకర్తలకు ఏర్పుల సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పుల సురేష్‌కు అభినందనలు తెలియజేసి, ఆయన నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే సబిత ఇంద్ర రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. బడంగ్‌పేట్‌లోని ఏజీఆర్ కాలనీలో 36 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు, నాదర్‌గుల్ శాంతి నగర్ కాలనీలో16 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు, గుర్రంగూడ జీబీఆర్ కాలనీలో 13 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఇస్నాపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 24:** ఇస్నాపూర్‌లో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులకు అందిన ఫిర్యాదు వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం హనుమాన్ నాయక్ తండాకు చెందిన గోరం ప్రశాంత్ (29) వ్యవసాయంతో పాటు కిరాణా దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో బైక్‌పై ఇస్నాపూర్ వైపు వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన ప్రైవేట్ బస్సు టీఎస్ 07 యూజీ 6612 అతని బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదం ధాటికి ప్రశాంత్ బైక్‌పై నుంచి కిందపడిపోయి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఘటనలో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించి ప్రమాదానికి సంబంధించిన వివరాలను సేకరించారు. ప్రమాదానికి కారణమైన ప్రైవేట్ బస్సు డ్రైవర్ బాబర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య నేనావత్ సుమలత పటాన్‌చెరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పటాన్‌చెరులోని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. ఈ ఘటనపై పటాన్‌చెరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, వాహనాల వేగం, డ్రైవర్ నిర్లక్ష్యం తదితర అంశాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరం

**పివిఎన్ కాలనీలో సీసీ కెమెరాలు ప్రారంభించిన సిఐ విజయ్ కుమార్**

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** శాంతి భద్రత పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని మల్కాజిగిరి సిఐ విజయకుమార్ పేర్కొన్నారు సోమవారం మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని పీవీఎన్ కాలనీలోని అపోలో హైట్స్ అపార్ట్‌మెంట్‌లో, అపార్ట్‌మెంట్ యజమానులు ఏర్పాటు చేసిన 17 సీసీ కెమెరాలను మల్కాజిగిరి పోలీసులచే జియో-ట్యాగింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మల్కాజిగిరి సీపీ సూచనల మేరకు "నేను సైతం ఠ మీ సురక్ష "కార్యక్రమంలో భాగంగా, గత వారం రోజులుగా పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ కాలనీలలో సుమారు 110 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి జియో-ట్యాగింగ్ చేశామని తెలిపారు.నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని, ముఖ్యమైన కూడళ్లు మరియు అపార్ట్‌మెంట్లలో ప్రజలందరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శంకర్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




## సంగారెడ్డిలో సంచలనం..
## జైలు నుంచి బెయిల్‌పై వచ్చిన యువతి మృతి

- తల్లిదండ్రుల హత్య కేసులో నిందితురాలిగా జైలు జీవితం
- ఇటీవలే బెయిల్‌పై విడుదలై హాస్టల్‌లో నివాసం
- మహిళా హాస్టల్‌లో ఉంటూ మృతి మృతిపై పలు అనుమానాలు..
- మృతికి అసలు కారణంపై కొనసాగుతున్న విచారణ
- పోస్ట్‌మార్టం నివేదిక కోసం పోలీసుల ఎదురుచూపు
- తల్లిదండ్రుల కేసు తర్వాత యువతి మృతి.. సంగారెడ్డిలో సంచలనం
- పూర్తి వివరాల కోసం పోలీసుల దర్యాప్తు

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 24:** తల్లిదండ్రుల హత్య కేసులో నిందితురాలిగా జైలుకు వెళ్లి ఇటీవల బెయిల్‌పై బయటకు వచ్చిన 25 ఏళ్ల యువతి సంగారెడ్డిలో మృతి చెందడం సంచలనంగా మారింది. సోమవారం సంగారెడ్డిలోని ఓ మహిళా హాస్టల్‌లో ఆమె మృతి చెందినట్లు సమాచారం. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల ప్రాథమిక వివరాల ప్రకారం.. సంగారెడ్డిలో నర్సుగా పనిచేసిన సదరు యువతి గతంలో తన తల్లిదండ్రులు దశరథ, లక్ష్మి మృతికి సంబంధించిన కేసులో నిందితురాలిగా జైలుకు వెళ్లింది. ప్రియుడితో వివాహానికి తల్లిదండ్రులు అంగీకరించకపోవడంతోనే ఈ ఘటన చోటుచేసుకున్నట్లు అప్పట్లో కేసు నమోదైంది. ఈ కేసులో అరెస్టయిన యువతి కొంతకాలం జైలులో ఉండి ఇటీవల బెయిల్‌పై విడుదలైంది. జైలు నుంచి బయటకు వచ్చిన అనంతరం ఆమె సంగారెడ్డిలోని ఓ మహిళా హాస్టల్‌లో ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం ఆమె మృతి చెందిన విషయం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితులను పరిశీలించారు. ప్రాథమికంగా లభించిన సమాచారం మేరకు గతంలో తల్లిదండ్రుల మృతికి సంబంధించి నమోదైన కేసులో ప్రస్తావించిన మత్తు ఇంజక్షన్ అంశంతో ఈ ఘటనకు సంబంధం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే యువతి మృతికి అసలు కారణం ఏమిటన్నది అధికారికంగా నిర్ధారణ కాలేదు. యువతి మృతికి ముందు ఎవరితోనైనా మాట్లాడిందా? ఆమెకు ఎవరైనా ఫోన్ చేశారా? ఇటీవల ఆమె మానసిక పరిస్థితి ఎలా ఉంది? హాస్టల్‌లో చివరిసారిగా ఆమెను చూసింది ఎవరు? అనే అంశాలపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. హాస్టల్‌లోని పరిసరాలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే మృతదేహానికి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం అందే నివేదిక ఆధారంగా మృతికి గల కారణంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు. తల్లిదండ్రుల హత్య కేసులో జైలుకు వెళ్లిన యువతి.. బెయిల్‌పై విడుదలైన కొద్ది కాలానికే మృతి చెందడంతో ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. యువతి మృతికి సంబంధించిన అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## డ్రైవింగ్‌లో సీట్‌బెల్ట్ తప్పనిసరి: శంకర్‌పల్లి పోలీసులు

**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని శంకర్‌పల్లి పోలీసులు సూచించారు. సోమవారం శంకర్‌పల్లి పట్టణ పరిధిలోని బీడీఎల్ క్రాస్‌రోడ్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. కార్లలో ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రాంగ్‌రూట్‌లో ప్రయాణించవద్దని హెచ్చరించారు. అదేవిధంగా వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రమాదాల నివారణకు వాహనదారులు నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని పోలీసులు కోరారు. ఈ వాహన తనిఖీల కార్యక్రమంలో ఏఎస్సైలు కాటంరాజు, చంద్రకళ పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం





**ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు**

**గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, పాలకవర్గం**

**గ్రామ అభివృద్ధి కమిటీ**

**సంస్థాన్ నారాయణపురం,క్రైమ్ మిర్రర్:** ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, పాలకవర్గం, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు హెచ్చరించారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి, వాటిని తిరిగి స్వాధీనం చేసుకునే చర్యలు చేపట్టారు. ప్రభుత్వానికి చెందిన భూములను అక్రమంగా ఆక్రమిస్తున్నారని, ప్రజా అవసరాలకు ఉపయోగపడాల్సిన భూములు కబ్జాకు గురికాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు. ఇప్పటికే గుర్తించిన కబ్జాలను తొలగించి ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కందకాలను జేసీబీల సహాయంతో శుభ్రం చేసి, అక్రమ నిర్మాణాలు, శిథిలాలను తొలగించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు కొనసాగుతాయని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ అభివృద్ధి కమిటీ, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గుమ్మడిదల అభివృద్ధికి సంపూర్ణ సహకారం..

**రూ.1.69 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 24:** నూతనంగా ఏర్పడిన గుమ్మడిదల మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం గుమ్మడిదల మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, నాగిరెడ్డిగూడెంలో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకును ప్రారంభించారు. బొంతపల్లిలో న్యూల్యాండ్ పరిశ్రమ సహకారంతో రూ.86.50 లక్షలతో రెండు ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులకు, వీరన్నగూడెంలో రూ.15 లక్షల సీఆర్ఆర్ నిధులతో అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గుమ్మడిదలలో హానర్ ల్యాబ్స్, మైత్రి పరిశ్రమల సహకారంతో రూ.45 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, యూజీడీ పనులకు కూడా శ్రీకారం చుట్టారు. అనంతరం నాగిరెడ్డిగూడెంలో న్యూల్యాండ్ పరిశ్రమ సహకారంతో రూ.22 లక్షలతో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ తదితర మౌలిక వసతులను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే లక్ష్యమన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని చెప్పారు. గుమ్మడిదల ప్రాంత అభివృద్ధిలో పరిశ్రమల యాజమాన్యాలు సామాజిక బాధ్యతతో భాగస్వామ్యం కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు పరిశ్రమల సహకారం అందడంతో అభివృద్ధి పనులను మరింత వేగంగా పూర్తి చేయగలుగుతున్నామని తెలిపారు. పనుల్లో నాణ్యతకు రాజీపడకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు**

ఇదిలా ఉండగా పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారం డివిజన్ పరిధిలోని బీసీ కాలనీలో సోమవారం సాయంత్రం నిర్వహించిన అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ



సందర్భంగా అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హనుమంత్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ భాగస్వామ్యమవుతూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.





# పేద విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ :** పేద విద్యార్థులను ప్రోత్సహించి, వారి విద్యాభివృద్ధికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ది న్యూ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం సేవా కార్యక్రమం నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని హాస్టల్ హోమ్‌లో 40 మంది పేద విద్యార్థులకు అవసరమైన నోటు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు బాలు నాయక్ మాట్లాడుతూ..విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం ఏర్పాటు చేశారు. పేద విద్యార్థులు చదువులో రాణించేందుకు, వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఫౌండేషన్ అధ్యక్షుడు బాలు నాయక్, కమిటీ సభ్యులు తెలిపారు. విద్యకు సంబంధించిన అవసరాల్లో పేద పిల్లలకు ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తామని పేర్కొన్నారు.

# మందమర్రి సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వృత్తి విద్యా శిక్షణ తరగతులు

**మందమర్రి టౌన్ ఆగస్టు 24 క్రైమ్ మిర్రర్:** మందమర్రి ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు,యువత స్వయం ఉపాధి పొందేందుకు వీలుగా పలు వృత్తి విద్యా కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సోమవారం డిజిఎం పర్సనల్ సీహెచ్ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ మూడు నెలలు శిక్షణ,కంప్యూటర్ డి.టి.పి రెండు నెలల శిక్షణ ఇవ్వబడును అని అన్నారు. వీటికి అర్హులైన వారు భూ నిర్వాసితుల భార్య వారి పిల్లలు, సింగరేణి కార్మికులు మాజీ కార్మికుల భార్య వారి పిల్లలు,కేకే ఓసీపీ, ఆర్కే ఓసీపీ ప్రాజెక్టుల పరిసర ప్రాంతాలు, బెల్లంపల్లి, కాసిపేట, సోమగూడెం, మందమర్రి,రామకృష్ణాపూర్ చుట్టుపక్కల గ్రామాల మహిళలలు, ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. సింగరేణి ఉద్యోగి లేదా మాజీ కార్మికులైనచో ఐడెంటిటీ కార్డు జత చేయాలని అన్నారు. అందజేయాల్సినవి ఎస్ ఎస్ సి మెమో,ఆధార్ కార్డ్ ,పాస్ ఫోటో జీఎం ఆఫీస్ నందు గల జీఎం పీఏ ఆఫీస్ లో తేదీ: 31.08.2026 వరకు అందజేయాలని పేర్కొన్నారు. ఎవరికైనా ఏమైనా సందేహాలు ఉంట 70328 78575, 9490940391 ఈ నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.